ADMISSIONS ARE IN PROGRESS 2024-25

Secretary & Correspondent
Bikki Venkateshwarlu
M.Sc (Physicis), M.Ed.

Join your kids with us & Empower their Academic Excellence with Ethical Foundations

INDIRA VIDYALAYA

Nursery to VII class, English Medium

Near Bodrai, Mahabubabad.

Cell: 9701912300, 9705412300

దిన పత్రిక

# తొలి సమయం

వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 02 సంచిక : 12 ఆదివారం 12-01-2025 ఎడిటర్ : వేముల అయోధ్య రాములు పేజీలు : 4 వెల : 5 రూ/..

## నెలాఖరులోగా కొత్త ఉస్మానియా నిర్మాణానికి శంకుస్థాపన

**- పలు నమూనాలు పరిశీలించిన సిఎం - ఉస్మానియాపై అధికారులతో సమీక్ష**

**- కార్పోరేట్‌కు దీటుగా ఉండాలని రేవంత్ ఆదేశం - ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన సిఎం**

**హైదరాబాద్,జనవరి11:** ఈ నెలాఖరులోగా కొత్త ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేసేందుకు వీలుగా చర్యలు తీసుకోవాలని అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. కొత్త ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణంపై శనివారం తన నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులతో సమీక్ష నిర్వహించారు. గోషామహల్ లో ప్రతిపాదిత స్థలానికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసు కున్నారు. పోలీస్ శాఖ పరిధిలో ఉన్న ఆ స్థలాన్ని వైద్యఆరోగ్య శాఖకు వీలైనంత త్వరగా బదిలీ చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. రెండు శాఖల మధ్య భూ బదలాయింపు పక్రియ, ఇతర పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలన్నారు. ప్రతిపాదిత స్థలంలో చేపట్టాల్సిన నిర్మాణాలకు సంబంధించిన నమూనా మ్యాప్ లను అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. అధికారులు సూచించిన మ్యాప్ లలో పలు మార్పులు, చేర్పులను సూచించారు. అన్ని రకాల ఆధునిక వసతులతో ఉండేలా ఆసుపత్రి నిర్మాణం ఉండాలన్నారు సీఎం. రోడ్లు, పార్కింగ్, మార్చురీ, ఇతర మౌలిక సదుపాయాల విషయంలో భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని నమూనాలను రూపొందించాలని సూచించారు. భవిష్యత్తులో రోడ్డు విస్తరణ, ప్లై ఓవర్ లాంటి నిర్మాణాలు చేపట్టినా ఇబ్బందులు తలెత్తకుండా ఉండేలా ముందుచూపుతో డిజైన్లను రూపొందించాలన్నారు. అత్యాధునిక వసతులతో పాటు రోగుల సహాయకులు సేదతీరేందుకు గ్రీనరీ, పార్క్ లాంటి సదుపాయాలు ఉండేలా చూడాలన్నారు. కార్పోరేట్ ఆసుపత్రులకు ధీటుగా అత్యాధునిక వసతులతో ఆసుపత్రి నిర్మాణం ఉండేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. కొత్త ఉస్మానియా ఆసుపత్రి భవనాలు, ఇతర నమూనాలకు సంబంధించి పూర్తిస్థాయి డిజైన్లను రూపొందించాలన్నారు. ఈ నెలాఖరులోగా ఆసుపత్రి



నిర్మాణానికి శంకుస్థాపన చేసేందుకు వీలుగా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ సందర్భగా గోషామహల్ లో ప్రతిపాదిత స్థలానికి సంబంధించి శాఖల మధ్య భూ బదలాయింపు పక్రియ, ఇతర పనులను వీలైనంత వేగంగా పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రతిపాదిత స్థలంలో చేపట్టాల్సిన ఉస్మానియా ఆసుపత్రి, ఇతర నిర్మాణాలకు సంబంధించి నమూనా మ్యాప్ లను సీఎంకు వివరించిన అధికారులు. పలు మార్పులు, చేర్పులను రేవంత్ రెడ్డి సూచించారు. సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన సీఎం.. ప్రతి ఒక్కరూ ఊరెల్లి నలుగురితో కలవాలి.. ఇక, రాబోయే 50 ఏళ్ల కాలానికి గాను అవసరాలను అంచనా వేసి కొత్త ఆసుపత్రిని నిర్మించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఆసుపత్రికి నలువైపులా రహదారులు ఉండేలని చూడాలన్నారు. చికిత్స కోసం అన్ని జిల్లాల నుంచి ఆసుపత్రికి వచ్చే ప్రజలకు ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా కనెక్టివిటీ రోడ్లను డెవలప్ చేయాలని సూచించారు. రోడ్లు, పార్కింగ్, మార్చురీ, ఇతర మౌలిక సదుపాయాలను రూపొందించా లన్నారు. ఈ నెలాఖరులోగా ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేసేందుకు వీలుగా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు.

## ఆదివాసీల సంక్షేమం కోసం కాంగ్రెస్ కృషి

**ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను అభివృద్ధికి వినయోగిస్తాం**

**సాగర్ ఆదివాసీ సభలో డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క**



**నల్లగొండ,జనవరి11:** ఆదివాసీల కోసం చట్టాలు చేసి వాటిని అమలు చేసింది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఇక, చట్టాలను అమలు చేయించుకునే బాధ్యత మనపై ఉందని పేర్కొన్నారు. అలాగే, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను తూచా తప్పకుండా అమలు చేసే బాధ్యత నాది అని ఆయన తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది కాబట్టే.. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ అమలు అవుతుంది.. ఎస్సీ, ఎస్టీ సబ్ ఎ÷-లాన్ నిధులను పకడ్బందీగా ఖర్చు చేస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు. నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ లో ఆదివాసి ప్రజా ప్రతినిధుల సాధికారత శిక్షణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మల్లు భట్టి విక్రమార్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీలకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో ఒక లక్ష రూపాయలు అదనంగా ఇస్తామని తెలిపారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా లబ్దిదారుల్లో ఎక్కువగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలే ఉంటారు.. ఒక్క రక్తం చుక్క బయటకు రాకుండా పేదల కోసం తెచ్చిన గొప్ప పథకం ఉపాధి హామీ పథకం.. పోసా చట్టన్ని, ఫారెస్ట్ రైట్స్ యాక్ట్ పకడ్బందీగా అమలు చేస్తామన్నారు. ఇక, కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వస్తే రైతు బంధు ఉండదని బీఆర్ఎస్ పార్టీ ప్రచారం చేసింది.. కానీ, తాము అధికారంలోకి వచ్చాక మారో 2 వేలు అదనంగా కలిపి మొత్తం 12 వేల రూపాయలను ఇవ్వబోతున్నామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి, కాంగ్రెస్ నేత కొప్పుల రాజు తదితరులు పాల్గొన్నారు.

## కొండపోచమ్మ సాగర్ వద్ద విషాదం

**హైదరాబాద్‌కు చెందిన ఐదురుగు మునక**

**సరదాగా వచ్చి డ్యామ్‌లో మునిగి మృతి**

**విషయం తెలసి..తల్లిదండ్రుల కన్నీరుమున్నీరు**

**సిద్దిపేట,జనవరి11:** సిద్దిపేట జిల్లాలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. మార్కూక్ మండలంలోని కొండపోచమ్మ సాగర్ డ్యామ్‌లో పడి హైదరాబాద్‌కు చెందిన ఐదుగురు యువకులు ప్రాణాలు కోల్పోయారు. నగరానికి చెందిన ఏడుగురు యువకులు శనివారం కొండపోచమ్మ సాగర్‌కు ఈతకు వెళ్లారు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు వారిలో ఐదుగురు యువకులు నీటిలో మునిగి ప్రాణాలు కోల్పోయారు. మరో ఇద్దరు సురక్షితంగా బయటపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని ఘటనపై ఆరా తీశారు. మృతులు హైదరాబాద్‌కు చెందిన ధనుష్ (20), లోహిత్ (17), దినేశ్వర్ (17), జతిన్ (17), శ్రీనివాస్ (17)గా గుర్తించారు. మృతి చెందిన ధనుష్, లోహిత్ ఇద్దరూ సొంత అన్నదమ్ములు. మృతదేహాలను స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. వారంతా స్నేహితులు కావడంతో సంక్రాంతి పండుగకు సెలవులు వచ్చేయడంతో ఎక్కడికైనా వెళ్లి ఎంజాయ్ చేయాలని భావించారు. అందుకు వారు సిద్దిపేట జిల్లాలోని కొండపోచమ్మ సాగర్ డ్యామ్‌కు బయలుదేరారు. అక్కడా బాగా ఎంజాయ్ చేసేందుకు ఏడుగురు యువకులు తమ తల్లిదండ్రులకు చెప్పి బయలుదేరారు. కానీ అదే వారికి చివరి చూపు అవుతుందని తల్లిదండ్రులు భావించలేదు. సరదాగా గడపడానికి వెళ్లిన వారి వెనకే మృత్యువు ఉందని గ్రహించలేకపోయారు. అనుకున్న విధంగా డ్యాం దగ్గరు చేరుకున్న ఆ ఏడుగురు యువకులు.. ఈత కొట్టాలని భావించారు. అంతా కలిసి డ్యాంలోకి దిగారు.. ఇంతలో ఏం జరిగిందో తెలియదు ఒకరి ఒకరి తర్వాత డ్యాంలో పడి గల్లంతయ్యారు. వీరు మునిగిపోతున్నట్లు గుర్తించిన గత ఈతగాళ్లు వెంటనే రంగంలోకి దిగారు. కానీ అప్పటికే జరగాల్సి నష్టం జరిగిపోయింది. ముందుగా యువకులు గల్లంతయ్యారన్న విషయం తెలిసిన వెంటనే వారి కోసం గజ ఈతగాళ్లు గాలింపు చర్యలు చేపట్టారు. మొత్తం ఏడుగురు యువకుడు డ్యాంలో పడిపోగా.. వారిలో ఇద్దరు సురక్షితంగా బయటపడ్డారు. మిగిలిన ఐదుగురు యువకులు ప్రాణాలు కోల్పోయారు. వారి మృతదేహాలను ఒడ్డుకు చేర్చారు గజ ఈతగాళ్లు.వీరి మృతి విషయాన్ని తల్లిదండ్రులకు సమాచారం అందించారు. విషయం తెలిసిన తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. సరదాగా వెళ్లిన తమ బిడ్డలు విగతజీవులుగా మారడంతో తల్లిదండ్రుల శోకం వర్ణణాతీతం. యువకుల మృతి వార్త తెలిసి ముషీరాబాద్‌లోనూ విషాదఛాయలు అలముకున్నాయి.

## భువనగిరి బిఆర్ఎస్ కార్యాలయంపై దాడి

**భువనగిరి/హైదరాబాద్,జనవరి11:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై భారాస భువనగిరి జిల్లా అధ్యక్షుడు కంచెల రామకృష్ణారెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆరోపిస్తూ భువనగిరిలోని భారాస కార్యాలయంపై కాంగ్రెస్ శ్రేణులు దాడికి పాల్పడ్డాయి. సీఎం రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేశారని కాంగ్రెస్ కార్యకర్తలు ఆరోపించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పట్ల ఇలాంటి వ్యాఖ్యలు చేయడం తగదని యువజన కాంగ్రెస్ కార్యకర్తలు నిరసన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో భారాస కార్యాలయంపై దాడి చేసి కిటికీ అద్దాలను ధ్వంసం చేశారు. అనంతరం కార్యాలయం ముందు బైఠాయించి నిరసన తెలిపారు. ఇదిలావుంటే యాదాద్రి భువనగిరి జిల్లా భారాస పార్టీ కార్యాలయంపై కాంగ్రెస్ శ్రేణుల దాడిని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. ప్రతిపక్ష పార్టీల కార్యాలయాలపై దాడులు చేయడం కాంగ్రెస్ పార్టీకి అలవాటుగా మారిందన్నారు. ఇందిరమ్మ రాజ్యం పేరుతో అధికారంలోకి వచ్చి ఇష్టానుసారం వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. భువనగిరి జిల్లా పార్టీ అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేక, కాంగ్రెస్ పార్టీ దాడులు చేయించడం అత్యంత హేయమైన చర్య అని ఆక్షేపించారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తున్న భారాస కార్యకర్తలు, నాయకులు, పార్టీ కార్యాలయాలపై దాడులు చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెబుతారన్నారు. పదేళ్లపాటు ప్రశాంతంగా ఉన్న తెలంగాణ.. అరాచకాలకు చిరునామాగా మారిందని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

## కెటిఆర్ లొట్టపీసు భాషను ప్రజలు గమనిస్తున్నారు

**ఫార్ములా కేసులో అవినీతి అన్నది ఎసిబి, ఇడి తేలస్తాయి**

**మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడి**



**ఖమ్మం,జనవరి11:** కెటిఆర్ లొట్టపీసు భాషను ప్రజలు గమనిసతున్నారని, ఆయనకు ఎలా బుద్ది చెప్పాలో వారికి తెలుసని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సిఎంను తిడుతూ వాడుతున్న భాష ఆయన దిగజారుడు రాజకీయాన్ని సూచిస్తోందన్నారు. మా ప్రభుత్వం ఏ ఒక్కరి మీద కక్ష్యపూరితంగా చర్యలు చేపట్టడం లేదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ కారు రేసింగ్ లో చట్టం తన పని తానే చేసుకుని పోతుంది.. కేటీఆర్ సీఎం రేవంత్ రెడ్డినీ లొట్టపీస్ ముఖ్యమంత్రి అన్నారు ఆయన బాషకు నమస్కారం.. ఆయన మాట్లాడే ప్రతి మాటను ప్రజలు గమనిస్తున్నారు.. విచారణ కాకుండా ఈ ప్రభుత్వం ఏ ఒక్కరినీ అరెస్టు చేయదు.. అది బండి సంజయ్ కి కూడ బాగా తెలుసు.. విచారణ లేకుండా ఈ ప్రభుత్వం ఎవరిని అరెస్ట్ చేయరు.. ఏసీబీ రంగంలోకి రాగానే ఈడీ ఎంటర్ వచ్చింది.. స్టేట్ గవర్నమెంట్ పొల్యూట్ అయిందంటే కేంద్ర ప్రభుత్వం కూడా ఈడీ కూడా ఎందుకు రంగంలోకి వచ్చింది.. అందులో అవినీతి జరిగిందని రుజువైంది కాబట్టి ఈడీ రంగంలోకి వచ్చింది అని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు. తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం సంక్రాంతికి ముందే అర్హులైన పేదలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తామని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. డబుల్ బెడ్ రూమ్ ఇల్లు లేని వారు ఎవరో రెచ్చగొడితే వాళ్ల మాటలు విని మీరు అభద్రతకు లోనూ కావొద్దని చెప్పుకొచ్చారు. అలాగే, ఈ నెల 26వ తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా మరో నాలుగు హామీలను నెరవేరుస్తామని పేర్కొన్నారు. ఇక, రైతు బంధు ఇవ్వలేదని, ఇళ్లు ఇవ్వలేదని మాజీ ముఖ్యమంత్రి టీం దుష్ప్రచారం చేస్తుంటుంది.. వారి అసత్య ప్రచారాన్ని నమ్మవద్దు అని చెప్పారు. అలాగే, యోగ్యమైన భూమి ఉన్న వారందరికీ రైతుబంధు అందిస్తాం.. కానీ, రియల్ ఎస్టేట్ భూములకి మాత్రం ఒక్క రూపాయి కూడా ఈ ప్రభుత్వం చెల్లించదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు.ఇక, రైతు బంధు విషయంలో ఎవరు అభద్రతకు లోనూ కావొద్దు అందరికీ ప్రభుత్వ పథకాలు వస్తాయని ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారు. ఇందిరమ్మ ఇండ్లు కేటాయింపుల్లో ప్రత్యర్థులు రెచ్చగొట్టే చర్యలకు మీరు లోనూ కావద్దు.. గత ప్రభుత్వంలో ఇల్లు కట్టి వదిలేసిన అన్ని ఇండ్లని పూర్తి చేసి ప్రజలకి అందిస్తాం.. మొదటి విడతగా 3,500 ఇస్తున్నాం.. గ్రామ కమిటీలో అర్హులైన వారికి ఇల్లు కేటాయిస్తామని పేర్కొన్నారు.

## తెలంగాణలో సంవిధాన్ బచావో కార్యక్రమం

**27న హాజరుకానున్న రాహుల్, ఖర్గే**



**హైదరాబాద్,జనవరి11:** కాంగ్రెస్ అగ్రనేతలు మల్లిఖార్జున ఖర్గే, రాహుల్ గాంధీ ఈనెల 27న తెలంగాణ పర్యటనకు రానున్నారని కాంగ్రెస్ హైకమాండ్ అధికారిక ప్రకటన విడుదల చేసింది. భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తి కావడంతో ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని పార్టీ నిర్ణయించింది. ఈ సందర్భంగా తెలంగాణలో జరగనున్న 'సంవిధాన్ బచావో' ప్రదర్శనలో వారు పాల్గొనబోతున్నారు. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ఇటీవల జరిగిన సమావేశంలో బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వంపై రాజ్యాంగ పరిరక్షణ కోసం నిరసనలు వ్యక్తం చేయాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా, జనవరి 26, 2024 నుంచి జనవరి 26, 2026 వరకు దేశవ్యాప్తంగా 'సంవిధాన్ బచావో రాష్ట్రీయ పాదయాత్ర'ను చేపట్టాలని ఆదేశాలు జారీ చేసింది. ఈ యాత్రను విజయవంతం చేయడానికి అన్ని స్థాయిల కాంగ్రెస్ శ్రేణులు సమిష్టిగా కృషి చేయాలని పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. మహేశ్‌కుమార్ గౌడ్ మంగళవారం పార్టీ శ్రేణులకు రాసిన లేఖలో, రాజ్యాంగాన్ని మార్చేందుకు బీజేపీ చేస్తున్న కుట్రలను ఎదుర్కొనేందుకు కాంగ్రెస్ చొరవ తీసుకుంటుందని స్పష్టం చేశారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం పార్టీ విస్తృత కార్యక్రమాలను చేపట్టాలని పిలుపునిచ్చారు. మల్లిఖార్జున ఖర్గే, రాహుల్ గాంధీ పర్యటనతో తెలంగాణ కాంగ్రెస్ కార్యకర్తలు ఉత్సాహంగా ఉన్నారు. 'సంవిధాన్ బచావో' ఉద్యమానికి ఈ పర్యటన కీలక మైలురాయిగా నిలుస్తుందని పార్టీ శ్రేణులు భావిస్తున్నాయి. ఈ కార్యక్రమంలో దేశవ్యాప్తంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొనబోతున్నారు.

## త్వరలో ఎమ్మెల్సీ అభ్యర్థుల ప్రకటన

**పార్టీలో పనిచేసిన వారికే పదవులు**

**దానం నాగేందర్ వ్యాఖ్యలను పరిశీలిస్తున్నాం**

**మీడియా సమావేశంలో పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్**

**హైదరాబాద్,జనవరి11:** గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిని త్వరలో ప్రకటిస్తామని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్ వెల్లడించారు. నాలుగు పేర్లు పరిశీలనలో ఉన్నాయని, ఆల్ఫోర్స్ విద్యాసంస్థల ఛైర్మన్ నరేందర్‌రెడ్డి పేరు చాలా మంది చెప్పారని పేర్కొన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మిత్రపక్షాలకు మద్దతు ఇస్తామని స్పష్టం చేశారు. శనివారం ఆయన గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడారు. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ వ్యాఖ్యలను పరిశీలించిన తర్వాత నిర్ణయం తీసుకుంటామన్నారు. అందరి రిపోర్టు కేసీ వేణుగోపాల్ వద్ద ఉందన్నారు. పార్టీ నేతలందరూ వచ్చే 20 ఏళ్లను దృష్టిలో పెట్టుకుని పనిచేయాలని గట్టిగా హెచ్చరించారని చెప్పారు. ఈ నెలాఖరుకు పార్టీలో అన్ని కమిటీలు వేస్తామని, పనిచేసిన వారందరికీ పదవులు ఇస్తామని స్పష్టం చేశారు. పనిచేసిన నాయకులకే పదవులు వస్తాయన్నారు. కార్పోరే షన్ పదవుల భర్తీ ఈ నెలాఖరుకి పూర్తవుతుందని తెలిపారు.తెలంగాణ మంత్రివర్గ విస్తరణపై పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ కీలక కామెంట్స్ చేశారు. మంత్రి వర్గ ఎప్పుడు ఉంటోందో తేల్చిచెప్పారు. అలాగే కాంగ్రెస్‌లో చేరికలు కూడా జోరుగా ఉంటాయన్నారు. గ్యాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థులకు సంబంధించి ప్రకటన ఉంటుందని తెలిపారు. సంక్రాంతి తర్వాత మంత్రివర్గ విస్తరణ చేస్తామని ప్రకటించారు. అలాగే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో సంప్రదింపులు చేస్తున్నామని.. సంకాంత్రి తర్వాత చేరికలు ఉంటాయని వెల్లడించారు. టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మిత్ర పక్షాలకు మద్దతు ఇస్తామన్నారన్నారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిని రెండు, మూడు రోజుల్లో ప్రకటిస్తామని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోసం నాలుగు పేర్లు పరిశీలనలో ఉన్నాయని చెప్పారు. అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి, ప్రసన్న హరికృష్ణ, మాజీ అధికారి గంగాధర్ పేర్లు పరిశీలనలో ఉన్నట్లు వెల్లడించారు.కాగా.. గత కొద్దినెలలుగా తెలంగాణ కేబినెట్ విస్తరణపై జోరుగా ప్రచారం జరుగుతున్న విషయం తెలిసిందే. గత ఏడాది డిసెంబర్‌లోనే మంత్రివర్గ విస్తరణ ఉంటుందని అంతా భావించారు. ఈ మేరకు తెలంగాణ కాంగ్రెస్ నేతలు ఢిల్లీకి వెళ్లి హైకమాండ్ పెద్దలతో చర్చలు కూడా జరిపారు. డిసెంబర్‌లోనే మంత్రి వర్గ విస్తరణ ఖాయమని అప్పట్లో మంత్రులు కూడా ప్రకటనలు చేశారు. యితే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విదేశీ పర్యటనలో ఉండగా.. ఈ నెలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో పాల్గొనేందుకు దావోస్‌కు వెళ్లనున్నారు.



# మూగబోయిన నర్సంపేట ప్రెస్ క్లబ్

## నూతన కార్యవర్గ ఎన్నికలు ఎప్పుడో

**జర్నలిస్టు సంఘాల లోపమా...**

**జర్నలిస్టు నాయకుల లోపమా, లేకజర్నలిస్టుల ఐక్యత లోపమా!**

**నర్సంపేట జర్నలిస్టులో గుసగుసలు**

**తొలి సమయం నర్సంపేట జనవరి 11**

నర్సంపేటలో మూగబోయి నర్సంపేట ప్రెస్ క్లబ్ నూతన పాలకవర్గం లేక విలవిలాడుతోంది.. నర్సంపేట నియోజకవర్గంలో ప్రస్తుతానికి ఆరు మండలాలు ఉన్నాయి గతంలో కొత్తగూడా ,గూడూరు మండలంలో పనిచేసే జర్నలిస్టులు నర్సంపేట ప్రెస్ క్లబ్ పరిధిలో పనిచేశాయి.

2008 ప్రెస్ క్లబ్ ఎన్నికలలో జర్నలిస్టులు ఓటు హక్కును వినియోగించుకొని కొత్త కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది, అప్పటినుంచి ఇప్పటివరకు ప్రెస్ క్లబ్ ఎన్నికలు నిర్వహించలేదు.. నర్సంపేట ప్రెస్ క్లబ్ ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారని ప్రతి జర్నలిస్టు ఆలోచన చేస్తున్నారని కొంతమంది సీనియర్ జర్నలిస్టులు మౌనంగా, ప్రస్తుతం వర్కింగ్ జర్నలిస్టులను పట్టించుకోని ఐక్యత కోసం జర్నలిస్టు ఎన్నికల కోసం ప్రయత్నం చేయకపోవడం లోపం ఏమిటి.. అని విశ్లేషకులు మేధావులు ఆలోచన చేస్తున్నారు.. ప్రధాన జర్నలిస్టు యూనియన్స్ బాధ్యతగా తీసుకొని నర్సంపేట ప్రెస్ క్లబ్ ఎన్నికలు నిర్వహించి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకొని నర్సంపేట నియోజకవర్గం లో పనిచేసే జర్నలిస్టు హక్కుల కొరకే కావచ్చు లేక జర్నలిస్టులపై దాడులను జరుగుతున్న వాటిని అరికట్టాలకు ఉపయోగపడతా యని కోరుకుంటున్నారు... కొన్ని సంవత్సరాలుగా ప్రెస్ క్లబ్ ఎన్నికలు నిర్వహించకుండా ఉండడానికి జర్నలిస్టుల నాయకుల లోపమా... లేక జర్నలిస్టులు ఐక్యమత్యంగా లేకపోవడం కారణమా...? ఎప్పుడు ఎప్పుడు ఎన్నికలు నిర్వహించి ప్రెస్ క్లబ్ కు నూతన వైభోగాన్ని తీసుకొస్తారని నర్సంపేట జర్నలిస్టులు ఎదురుచూస్తున్నారు.. ఎవరికి వారే యమునా తీరంగా ఒకపక్క ఎలక్ట్రాన్ మీడియా యూనియన్... మరోపక్క ప్రింట్ మీడియా కమిటీ లు ఇదంతా... సరియైన జర్నలిస్టు నాయకులు లేకనే అని జర్నలిస్టులు గుసగుసలు..

## బ్రాహ్మణ సంఘం క్యాలెండర్ డైరీ ఆవిష్కరణ

**తొర్రూరు బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు ఓలేటి లక్ష్మీనాచార్యులు**



**తొర్రూరు తొలి సమయం జనవరి 11**

తొర్రూరు మండల కేంద్రంలో బ్రాహ్మణ సంఘం క్యాలెండర్ ను అఫీషియల్ ప్రొఫెషనల్ స్టేట్ జనరల్ సెక్రెటరీ ఇంజమూరి సుధాకర్ మరియు తోరూర్ మండల బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు ఓలేటి లక్ష్మణాచార్యులు క్యాలెండర్ మరియు డైరీ ఆవిష్కరణ తదుపరి మాట్లాడుతూ తెలివైన వారు. మానవత్వం ఉన్నవారు. నిజాయితీ కలవారు. గొప్పవారు. నైతిక విలువలతో బతికేవారు. యాటిట్యూడ్ (పాజిటివ్) ఉన్నవారు. కొత్తగా ఆలోచించేవారు. విశాలంగా ఆలోచించేవారు. సృజనాత్మకంగా ఆలోచించేవారు. కష్టపడే గుణం ఉన్నవారు అని వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో వెంకటాచార్యులు మోహన్ సుధీర్ రాము పాల్గొన్నారు


### రాగపోయిన గూడెం పంచాయతీలో

## క్రికెట్ టోర్నమెంట్ సందడి



**తొలి సమయం ఇల్లందు జనవరి 11:**

ఇల్లందు మండలం రాగపోయిన గూడెం పంచాయతీ తంగేళ్ల గడ్డ యూత్ ఆధ్వర్యంలో యువతకు ప్రోత్సాహంగా క్రికెట్ టోర్నమెంట్ ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఇల్లందు మాజీ వైస్ ఎంపీపీ మండల రాము క్రీడాకారులను పరిచయం చేసుకుని వారి ఉత్సాహాన్ని ప్రశంసించారు. క్రీడలు యువత వ్యక్తిత్వ వికాసానికి, ఆత్మవిశ్వాసానికి దోహదపడతాయని, ఇలాంటి కార్యక్రమాలు మరింత మందికి ప్రేరణ కల్పిస్తాయని తెలిపారు. అనంతరం సరదాగా కాసేపు బ్యాటింగ్ చేస్తూ క్రీడాకారులతో మమేకమయ్యారు. ఈ కార్యక్రమంలో రాగపోయిన గూడెం సర్పంచ్ రాము, నియోజకవర్గ నాయకులు భార్గవ్, యువజన నాయకులు బండి ఆనంద్, రామారావు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు కూడా ఈ కార్యక్రమంలో భాగస్వామ్యమవుతూ, గ్రామ యువతను ప్రోత్సహించారు. గ్రామ యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్న ఈ టోర్నమెంట్ గ్రామంలోని క్రీడాస్ఫూర్తిని పెంపొందించేందుకు మరియు యువత ఆత్మవిశ్వాసాన్ని పెంచేందుకు గొప్ప వేదికగా నిలిచింది.



## నల్లగొండ జిల్లా ఇంటెలిజెన్స్ ఎస్పీ కవితపై వేటు

**డీజీపీ కార్యాలయానికి అటాచ్ చేస్తూ ఉత్తర్వులు జారీ**

**అక్రమ వసూళ్లు, సిబ్బంది వద్ద చేతివాటంపై ఆరోపణలు**

**నల్లగొండ, జనవరి 11:** అక్రమ వసూళ్లు, కిందిస్థాయి సిబ్బంది వద్ద చేతివాటం ప్రదర్శిస్తున్నట్లు ఆరోపణలపై నల్లగొండ జిల్లా ఇంటెలిజెన్స్ ఎస్పీ కవితపై వేటు పడింది. గంజి కవితను డీజీపీ కార్యాలయానికి అటాచ్ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. కవిత స్థానంలో శ్రీనివాస్ రావుకు పోస్టింగ్ ఇచ్చారు. సమగ్ర విచారణ అనంతరం కవితపై చర్యలు తీసుకునే అవకాశం ఉంది. అక్రమాలు, వసూళ్లకు పాల్పడుతున్నారని కవితపై ఆరోపణలు ఉన్నాయి. సొంత సిబ్బంది నుండి సైతం భారీగా వసూళ్లు చేసినట్టు ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. గత 15 రోజులుగా కవిత అక్రమాలపై రాష్ట్ర నిఘా విభాగం దృష్టి పెట్టింది. రేషన్, గుట్కా మాఫియా నుంచి అక్రమ వసూళ్లు, కింది స్థాయి సిబ్బంది వద్ద కూడా చేతివాటం ప్రదర్శించినట్టు నిర్ధారణ అయినట్లు సమాచారం. కవిత అక్రమాల్లో ఒక ఎస్ఐ, ముగ్గురు కానిస్టేబుల్స్, ఒక హెడ్ కానిస్టేబుల్ పాలుపంచుకున్నట్టు సమాచారం. ఈ నేపథ్యంలో కవిత షాడో టీమ్ పైనా విచారణ కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. పోలీసు ఉన్నతాధికారుల విచారణలో విస్తుపోయే నిజాలు వెల్లడవుతున్నట్లు సమాచారం. నల్లగొండ జిల్లాకు 2017 సంవత్సరంలో డీఎస్పీ కేడర్ అధికారిగా పోస్టింగ్‌పై వచ్చిన గంజి కవిత ఏడేండ్లుగా ఇక్కడే విధులు నిర్వర్తిస్తూ పదోన్నతులు పొంది బదిలీపై వెళ్లకుండా తన పలుకుబడిని ఉపయోగించి తిష్ఠ వేశారు. ఈ క్రమంలో అనేక అవినీతి ఆరోపణలు వినిపిస్తున్నాయి. తన తప్పులను కప్పి పుచ్చుకునేందుకు ఇతర పోలీస్ అధికారులు అవినీతికి పాల్పడుతున్నట్లు మూడు నెలలకు ఒక అధికారిపై రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులకు రిపోర్ట్‌లు ఇస్తూ తాను నిజాయితీ గల అధికారిగా వారిని నమ్మించి మన్ననలు పొందుతున్నారని లేఖలో పేర్కొన్నారు. నల్లగొండ, సూర్యాపేట రెండు జిల్లాలకు ఉన్నతాధికారిగా ఉంటూ ప్రభుత్వం నుంచి పోలీస్ సిబ్బందికి వచ్చే అలవెన్స్‌లు, ఇతర గ్రాంట్లను వారికి ఇవ్వకుండా కాజేస్తున్నట్లు ఆరోపించారు. ఇంటెలిజెన్స్ శాఖ నుంచి జిల్లాకు ప్రతి నెలా రూ. 35 వేలు ఎస్ఆర్ రూపంలో రెండు జిల్లాలకు కలిసి రూ.70 వేలు కేటాయిస్తుండగా, గత ఐదు సంవత్సరాల నుంచి సిబ్బందికి ఇవ్వకుండా ఆ అధికారే తీసుకుంటున్నట్లు సమాచారం. నాలుగు సంవత్సరాల క్రితం సదరు ఆఫీసర్‌కు బిడ్డ పుట్టడంతో పుట్టిన రోజు సందర్భంగా ఏటా నాలుగు తులాల చొప్పున ఇప్పటివరకు పదహారు తులాల బంగారం రెండు జిల్లాల సిబ్బంది నుంచి వసూలు చేసినట్లు లేఖలో ఆరోపించారు.

## ప్రశ్నిస్తే జైలుకెళ్లలా..?

**ప్రజాస్వామ్యంలో సీఎం రేవంత్ చర్యలు సబబు కాదు**

**మాజీ మంత్రి దయాకర్‌రావు**

**జనగామ, జనవరి 11:** సీఎం రేవంత్‌రెడ్డిని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎవరూ ప్రశ్నిస్తే వారిపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఇది ప్రజాస్వామ్యంతో మంచి పద్ధతి కాదని మాజీ మంత్రి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల అక్రమ అరెస్టు చేసిన ఆర్జీ టీవీ యూట్యూబ్ జర్నలిస్ట్ రాజ్ కుమార్‌ను శనివారం జనగామ జిల్లా కేంద్రంలోని సబ్ జైల్లో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, స్థానిక ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి దయాకర్ రావు విలేకరులతో మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి తన సొంత నియోజకవర్గం అయిన కొడంగల్‌లోని లగచర్లలో అమాయక గిరిజన రైతులను అక్రమంగా అరెస్టు చేసి జైలుకు తరలించడం జరిగిందన్నారు. రేవంత్ రెడ్డిది మొదటి నుంచి కక్షసాధింపు ధోరణి అని విమర్శించారు. తన 40 ఏళ్ల రాజకీయ జీవితంలో ఇంతటి దుర్మార్గమైన పాలన చూడలేదని తెలిపారు. పాలకుర్తి నియోజకవర్గంలోని కొండాపురంకు చెందిన కాంగ్రెస్ గిరిజన నాయకుడు శ్రీనివాసు తన భార్య కాపురానికి రావడం లేదంటూ పీఎస్ ఎదుట ఒంటిపై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్య చేసుకోవడం జరిగిందన్నారు. ఈ విషయంలో శ్రీనివాస్‌ను కాంగ్రెస్ పార్టీకి చెందిన కొందరు నాయకులు పీఎస్‌లో అక్రమంగా కొట్టించడంతో తాను ఒంటిపై పెట్రోల్ పోసుకున్నట్లు డెత్ స్టేట్మెంట్ ఇచ్చినా కూడా ఇంతవరకు దానిపై ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదని పేర్కొన్నారు. తొర్రూరుకు చెందిన ఓ గిరిజన యువకుడు అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ప్రచారం చేసి ఇటీవల ప్రభుత్వ నుంచి ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు కావడం లేదని సోషల్ మీడియాలో ప్రశ్నించినందుకు ఆ యువకుడిని రెండు రోజులపాటు పీఎస్ లో పెట్టి కొట్టించడం జరిగిందని తెలిపారు.

### దీక్షకుంటలో హజ్రత్ సయ్యద్ యాకూబ్ షావలి బాబా

## దర్గా ఉర్సు ఉత్సవాలు

**తొలి సమయం నెక్కొండ జనవరి 12:**



పర్వతగిరి మండలం అన్నారం షరీఫ్ మాదిరిగా వరంగల్ జిల్లా నెక్కొండ మండలం దీక్షకుంట గ్రామంలో వెలసిన హజ్రత్ సయ్యద్ యాకూబ్ షావలి బాబా...ఆ దేవదర్శనానికి కుటుంబ సమేతంగా కాకుండా దీక్షకుంట గ్రామ చుట్టుపక్క గ్రామాల ప్రజలకు ఆరాధ్య దైవంగా కోరికలు తీర్చే హజ్రత్ సయ్యద్ షా వలి బాబా  గంధం ఉత్సవాలు... ప్రతి సంవత్సరం జనవరి నెలలోని 16.01.2025 గురువారం నాడు గంధం అదేవిధంగా 17.01.2025 శుక్రవారం రోజున దీపారాధన (ఉరుసు) ఉత్సవాలు నిర్వహించబడతాయి కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని గంధం ఉత్సవాలతోపాటు ఉర్సు  ఉత్సవాలను విజయవంతం చేయాలని యాకూబ్ ఖాన్, చాంద్ బాషా  కోరారు.

### అర్జీటీవీ జర్నలిస్ట్ రాజకుమార్

## అక్రమ అరెస్ట్‌కు నిరసన



**తొర్రూరు తొలి సమయం జనవరి 11**

పాలకుర్తి నియోజకవర్గం కేంద్రంలో బి ఆర్ ఎస్ పార్టీ గిరిజనుల ఆధ్వర్యంలో భారీ ధర్నా ఆర్జీ టీవీ అనేది గిరిజన బిడ్డలు పెట్టినటువంటి పబ్లిక్ వాయిస్ ఛానల్ నేడు అన్యాయంగా ఒక పేద కుటుంబం గిరిజన యువకుడి పై కేసులు పెట్టడం సరికాదు వెంటనే కేసు విత్ డ్రా చేసుకొని అతని వెంటనే విడుదల చేయాలని రాష్ట్రవ్యాప్తంగా బి ఆర్ఎస్ పార్టీ తరపున అన్ని మండల పార్టీలు పాల్గొని తోరూర్ మండల కేంద్రంలో ధర్నాలు విజయవంతం చేశారు.

## ఆదివాసిల సాధికారత శిక్షణ కార్యక్రమం

**ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్**



**తొలి సమయం దంతాలపల్లి జనవరి 11**

నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజకవర్గంలో ప్రాజెక్ట్ హౌజ్ వద్ద జరిగిన ఆదివాసీ నాయకుల సాధికారత శిక్షణ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్ర మార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి తో కలిసి పాల్గొన్న ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్ ఈ కార్యక్రమంలో ఏఐసీసీ ఎస్సీ ఎస్టీ ఓబీసీ కో ఆర్డినేటర్ కొప్పుల రాజు, మరియు ఎమ్మెల్యేలు రాందాస్ నాయక్, బాలునాయక్, కందూరు జైవీర్ రెడ్డి, మందుల సామేల్, బత్తుల లక్ష్మారెడ్డి, ట్రైకార్ చైర్మన్ బెల్లయ్య నాయక్, నల్గొండ జిల్లా కలెక్టర్,ఎస్పీ శరత్ చంద్ర పవార్ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## నేషనల్ ప్రీమియర్ సామాజిక సేవ ఉత్తమ అవార్డు అందుకున్న దళిత రత్న కొండ్ర ఎల్లయ్య

**తొలి సమయం మహబూబాబాద్ జనవరి11:**




జిల్లా కేంద్రానికి చెందిన యంఆర్ పిస్ జాతీయకార్యదర్శి, దళితరత్న కొండ్ర ఎల్లయ్య కు హైదరాబాద్ లో పారుపల్లి రవిశ్రీఫౌండేషన్ వారు గత 30 సంవత్సరాలుగ వివిధ స్వచ్ఛంద కార్యక్రమాలను నిర్వహిస్తున్నందు నందుకుగాను నేషనల్ ప్రీమియర్ అవార్డుకు ఎంపిక చేసారు. హైదరాబా దులోని సరస్వతిపరిషత్ ఫంక్షన్ హాల్ లో  రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చింతల శ్రీనివాస్ రావు, సూర్యకళ  పారుపల్లి రవిశ్రీ,  చేతుల మీదుగా శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేయడం జరిగింది.

# సంక్రాంతికి ఊరెళ్లిన పట్నవాసులు

**- జాతీయ రహదారులపై వాహనాల బారులు - టోల్‌గేట్ల వద్ద గంటలతరబడి క్యూలు**

**- నగరం నుంచి ప్రత్యామ్నాయా మార్గాల్లో పంపించిన పోలీసులు - మెట్రో రైళ్లు ఫుల్..బస్టాండ్లు కిటకిట**

**హైదరాబాద్/విజయవాడ,జనవరి11:** సంక్రాంతి పండగ సందర్భంగా నగరవాసులు వాహనాల్లో సొంతూళ్లకు క్యూకట్టడంతో.. దాదాపు అన్ని రూట్లలో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఏటా ఇదేతంతు కనిపించినా ఎలాంటి చర్యలు తీసుకోలేదు. దీనికితోడు విజయవాడ రహదారిలో రిపేర్లు కూడా వాహనదారులకు పరీక్ష పెట్టాయి. పెద్ద సంఖ్యలో వాహనాలు రోడ్డెక్కడంతో ఆయా ప్రాంతాల్లో భారీగా ట్రాఫిక్ జామ్ నెలకొంది. శనివారం నుంచి సెలవులు ప్రారంభం కావడంతో ఇటు విజయవాడ, అటు వరంగ్ల, ఇటు నిజామాబాద్రూట్లలో రద్దీ పెరిగింది. సొంత కార్లలో బయలుదేరిన వారికి ట్రాఫక్ జామ్ చీకాకు తెప్పించింది. టోల్‌గేట్ల వద్ద కిలోమీటర్ల మేర వాహనాలు బారులు తీరుతున్నాయి. దీంతో టోల్‌గేట్ల వద్ద రద్దీ లేకుండా పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా వాహనాలను దారి మళ్లించారు. రాచకొండ సీపీ సుధీర్‌బాబు ఆధ్వర్యంలో పండగ రద్దీ నివారణకు చర్యలు తీసుకున్నారు. సంక్రాంతి పండగ నేపథ్యంలో హైదరాబాద్ నగరవాసులు స్వగ్రామాలకు బయలుదేరారు. వరుస సెలవులు ఉండటంతో సొంతూళ్లకు తరలివెళ్లారు. మరోవైపు పండగకు వెళ్లే వారితో మెట్రో రైళ్లలో రద్దీ నెలకొంది.

నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి ఎల్బీనగర్, మియాపూర్, సికింద్రాబాద్, ఎంజీబీఎస్, జేబీఎస్ తదితర ప్రాంతాలకు చేరుకునేందుకు మెట్రో రైళ్లలో ప్రయాణిస్తున్నారు. మియాపూర్, రాయదుర్గం, జేఎన్టీయూ, అమీర్‌పేట్, ఎంజీబీఎస్, పరేడ్ గ్రౌండ్స్, సికింద్రాబాద్, ఎల్బీనగర్, ఉప్పల్ తదితర స్టేషన్ల వద్ద రద్దీ నెలకొంది. సంక్రాంతి సెలవులు వచ్చాయంటే చాలు సొంతూళ్లకు పయనమవుతారు. ఈ క్రమంలో.. హైదరాబాద్-విజయవాడ రహదారిపై వాహనాల రద్దీ ఎక్కువగా ఉంటుంది. హైదరాబాద్ నుంచి పల్లెలకు వాహనాలు బారులు తీరాయి. ప్రతీసారి ఉన్నట్లే భారీ వాహనాల రద్దీతో గంటల తరబడి ట్రాఫిక్ నిలిచిపోతుంది. సంక్రాంతి సందర్భంగా సొంత ఊర్లకు పయనమైన వాహనాలతో టోల్ ప్లాజాల దగ్గర వాహనాల రద్దీ కొనసాగుతోంది. గత రాత్రి నుంచి ఇప్పటివరకు కూడా టోల్ గేట్స్ దగ్గర వాహనాల తాకిడి భారీగా ఉంది. జగ్గయ్యపేట దగ్గర చిలకల్లు, నందిగామ దగ్గర కీసర, గన్నవరం దగ్గర పొట్టిపాడు చెక్ పోస్టుల దగ్గర వాహనాల రద్దీ నెలకొంది. దీంతో సాధారణ రోజుల కంటే ఎక్కువ గేట్లను అందుబాటులో తెచ్చి వాహనాలను అనుమతి పంపిస్తున్నారు. రోజుకి సాధారణ రోజుల్లో 15 వేల వాహనాలు టోల్ గేట్ల నుంచి బయటకు వెళు ్తండగా.. ఇప్పుడు పండగ సీజన్ కావటంతో వాటి సంఖ్య 40,000 వరకు ఉంటుందని టోల్ గేట్ సిబ్బంది చెబుతున్నారు. వివిధ మార్గాల నుంచి వస్తున్న వాహనాలతో విజయవాడ నగరంలో ఫుల్ ట్రాఫిక్ జామ్ అవుతుంది.. ఇతర ప్రాంతాల నుంచి విజయవాడ వైపుకు వస్తున్న వాహనాలతో నగరంలోని ప్రధాన రహదారులు కిక్కిరిసి పోతున్నాయి. ఆర్టీసీ బస్టాండ్ ప్రాంతంలో రోడ్డుపై రెండు వైపులా భారీగా వాహనాలు నిలిచిపోతున్నాయి. వారధి వైపు నుంచి గుంటూరు, ప్రకాశం, నెల్లూరు, ఉభయ గోదావరి జిల్లాల వాహనాలు నగరంలోకి వస్తున్నాయి. అదే విధంగా హైదరాబాద్ హైవే నుంచి నగరంలోకి వచ్చి ఉభయ గోదావరి, విశాఖ వైపుకు భారీగా వాహనాలు తరలి వెళ్తున్నాయి. దీంతో వేల సంఖ్యలో వాహనాలు నగరం లోకి రావటంతో ట్రాఫిక్ తో రోడ్లు నిండిపోయాయి.

ప్రయాణికులతో హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై శనివారం ఉదయం రద్దీ పెరిగింది. అబ్దులాపూర్‌మెట్ ఓఆర్ఆర్ వద్ద భారీగా ట్రాఫిక్ జామ్ నెలకొంది. అబ్దుల్లాపూర్‌మెట్ నుంచి కొత్తగూడెం వరకు వాహనాలు నెమ్మదిగా కదిలాన్నాయి. చౌటుప్పల్ పంతంగి టోల్ ప్లాజా వద్ద వాహనాలు బారులు తీరాయి. సిబ్బంది 10 టోల్‌బూత్‌ల ద్వారా ఏపీ వైపు వెళ్తున్న వారిని పంపిస్తున్నారు. హైదరాబాద్ వైపు వచ్చే వారిని 6 గేట్ల ద్వారా పంపిస్తున్నారు. చౌటుప్పల్ కూడలిలో అండర్‌పాస్ నిర్మాణ పనుల వల్ల ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఆదివారం కూడా రద్దీ మరింత పెరుగుతుందనే అంచనాలు న్నాయి. రద్దీ దృష్ట్యా ప్రత్యామ్నాయ మార్గాలను పోలీసులు సూచిస్తున్నారు. మరోవైపు ప్రయాణికులతో ఎంజీబీస్, జేబీఎస్, దిల్‌సుఖ్ నగర్ బస్టాండ్లు, ఎల్బీ నగర్ కూడలి రద్దీగా మారాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎన్టీఆర్ జిల్లాలోని కీసర టోల్ఎ÷-లాజా వద్ద రద్దీ నెలకొంది. దీంతో వాహనాలు నెమ్మదిగా కదులుతున్నాయి. విజయవాడ వైపు వెళ్లే కార్లు, ఇతర వాహనాలతో నందిగామ వై జంక్షన్ వద్ద ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. వంతెన నిర్మాణం, అనుబంధ సర్వీస్ రోడ్డు నిర్మాణం కారణంగా రద్దీ పెరిగింది.


# నిజామాబాద్ ప్రభుత్వాసుపత్రిలో బర్త్‌డే పార్టీ

**- రోగుల ఇక్కట్లు పట్టించుకోని సిబ్బంది - వైద్య సిబ్బంది తీరుతో మండిపడ్డ రోగులు, బంధువులు**

**నిజామాబాద్,జనవరి11:** ఆస్పత్రిలో రోగుల బాగోగులు చూడాల్సిన వైద్య సిబ్బంది బర్త్‌డే పార్టీల పేరుతో విధులు మరిచారు. దీంతో రోగులు నిలదీయడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. నిజామాబాద్ ఆస్పత్రిలో ఈ ఘటన చోటుచేసుకుంది. విధులు మరచి వినోదాల్లో మునిగి తేలిన ప్రభుత్వాసుపత్రి సిబ్బంది తీరుపై రోగులు, బంధువులు దుమ్మెత్తి పోస్తున్నారు. రోగులను గాలికొదిలేసి జన్మదిన వేడుకలు చేసుకోవడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వాసుపత్రినే ఏకంగా ఫంక్షన్ హాల్‌గా మార్చేసిన అధికారి తీరును నిరసిస్తూ ఆస్పత్రి ఎదుటే పెద్దఎత్తున ఆందోళనకు దిగారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ ప్రతిమారాజ్‌పై రోగులు మండిపడ్డారు. ప్రతిమారాజ్ తన ఛాంబర్‌ను ప్రైవేట్ ఫంక్షన్ హాలుగా మార్చేసి బర్త్ డే వేడుకలు నిర్వహించారని రోగులు ఆరోపిస్తున్నారు.స్పత్రి సిబ్బంది మొత్తం ఒకే చోట చేరి వేడుకలు చేసుకుని సంబరాల్లో మునిగితేలారు. అయితే అదే సమయంలో ఆస్పత్రి సిబ్బంది తీరుతో రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. లక్ష్మి అనే మహిళలకు ఫిట్స్ రావడంతో కుటుంబసభ్యులు ఆమెను హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు. అయితే ఆస్పత్రి వర్గాలు జన్మదిన వేడుకలు చేసుకుంటూ బాధితురాలిని నిర్లక్ష్యంగా వదిలేశారు. అనారోగ్యానికి గురైన భార్యను ఓ భర్త ఏడో అంతస్తు వరకూ తన భుజాలపైనే మోసుకెళ్లాల్సిన దుస్థితి ఏర్పడింది. మరోవైపు స్కానింగ్ సెంటర్లు సైతం సిబ్బంది తెరవలేదు. అలాగే ఆస్పత్రిలో బెడ్లపై ఉన్న రోగులను సైతం పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహించారంటూ పెద్దఎత్తున ఆరోపణలు వస్తున్నాయి. తీవ్ర అనారోగ్యంతో ఆస్పత్రికి వస్తే తమను పట్టించుకోకుండా పార్టీలు చేసుకోవడం ఏంటని రోగుల బంధువులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సూపరింటెండెంట్ ప్రతిమారాజ్, సిబ్బంది తీరును ఖండిస్తూ ఆస్పత్రి ఎదుటే ఆందోళనకు దిగారు. ప్రతిమారాజ్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. డ్యూటీలు ఎగ్గొట్టి బర్త్ డే పార్టీలు చేసుకోవడం ఏంటని, ప్రాణాలు పోయినా మీకు పర్వాలేదా? అంటూ పెద్దఎత్తున నిరసనకు దిగారు.

# పదిలక్షలు వెచ్చించి పుస్తకాలు కొనుగోలు

**పుస్తక ప్రదర్శనలో పలురకాల పుస్తకాలు సేకరించిన పవన్**



**విజయవాడ,జనవరి11:** విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం సందర్శించిన డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ దాదాపు పదిలక్షల విలువ చేసే పుస్తకాలు కొనుగోలు చేశారు. అందులో తెలుగులోకి అనువదించిన ఖురాన్ కూడా ఉండడం విశేషం. ఈ నెల 2వ తేదీన బుక్ ఫెస్టివల్ ను డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రారంభించారు. ఈ పుస్తక మహోత్సవం 12తో ముగియనుంది. పుస్తక మహోత్సవం ప్రతి రోజు మధ్యాహ్నం 2 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు కొనసాగుతుంది. మూడున్నర దశాబ్దాలుగా విజయవాడలో ఏటా పుస్తక మహోత్సవం నిర్వహిస్తోన్నారు. అయితే.. ఈ రోజు ఉదయం డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పుస్తక మహోత్సవాన్ని ప్రత్యేకంగా సందర్శించారు. తన కోసం ప్రత్యేకంగా ఉదయం పూట రెండు గంటలు స్టాల్స్ ఓపెన్ చేయాలని పవన్ విజ్ఞప్తి చేయడంతో నిర్వాహకులు అంగీకరించారు. కల్యాణి పబ్లికేషన్స్, తెలుగు ఇస్లామిక్ పబ్లికేషన్స్ సహా మరికొన్ని స్టాళ్లను పవన్ సందర్శించారు.. అనంతరం.. 6, 9 తరగతులు పుస్తకాలు, డిక్షనరీ, ఎకనామిక్స్, ౚ÷నాన్స్ పుస్తకాలతో పాటుగా తెలుగులో అనువదించిన ఖురాన్ గ్రంథంతో పాటు చాలా పుస్తకాలను కొనుగోలు చేశారు. రూ.10 లక్షలు విలువ చేసే పుస్తకాలను ఆయన కొనుగోలు చేయడం విశేషం. పవన్ కళ్యాణ్ తన సొంత నియోజకవర్గమైన పిఠాపురంలో యువత కోసం ఓ మంచి లైబ్రరీ ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు. అందు కోసమే ఇన్ని డబ్బులు వెచ్చించి మరీ భారీగా పుస్తకాలు కొనుగోలు చేసినట్లు తెలుస్తోంది. తనకు జీవితంలో నిలబడే ధైర్యాన్నిచ్చింది పుస్తకాలే అని ఈ పుస్తకమహోత్సవాన్ని ప్రారంభించిన సందర్భంగా పవన్ కళ్యాణ్ వ్యాఖ్యానించిన విషయం విదితమే.. తన తల్లిదండ్రుల వల్ల పుస్తక పఠనం అలవాటైందని, రూ.కోటి ఇవ్వడానికి ఆలోచించను గానీ పుస్తకం ఇచ్చేందుకు ఆలోచిస్తానని చెప్పుకొచ్చారు. పుస్తకం ఇవ్వాలంటే తన సంపద ఇచ్చినంత మదనపడతానని.. కొందరు పుస్తకాలు అడిగితే కొనిస్తా గానీ తన వద్ద ఉన్న పుస్తకాలు ఇవ్వనని చెప్పారు. పుస్తక పఠనం లేకపోతే జీవితంలో ఏమయ్యేవాడినో అనిపిస్తుందని, తాను కోరుకుంటున్న చదువు పుస్తకాల్లో లేదని పవన్ కళ్యాణ్ వ్యాఖ్యానించిన విషయం విదితమే..

## హైదరాబాద్ తరవాత వరంగల్‌లో రియల్ బూమ్

**క్రెడాయ్ ప్రాపర్టీ షో ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్**

**వరంగల్,జనవరి11:** హనుమకొండ జిల్లాలో 3వ ఎడిషన్ క్రెడాయి వరంగల్ ప్రాపర్టీ షోను మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. క్రెడాయి ప్రాపర్టీ షో మూడవ ఎడిషన్ వరంగల్ లో విజయవంతంగా నిర్వహిస్తున్న క్రెడాయి ప్రతినిధులకు అభినందనలు తెలిపారు. హైదరాబాద్ తరువాత వరంగల్, హనుమకొండ, కాజీపేట మూడు సిటీ లు కలిసి అభివృద్ధిలో దూసుకుపోతున్నాయన్నారు.. ఇటీవలే ఈ ప్రాంతంలో ఆరు వేల కోట్లతో ముఖ్యమంత్రి అభివృద్ధి పనులు చేపట్టారని, ప్రాపర్టీ షో జరుగుతుంది అంటే వరంగల్, హనుమకొండ, కాజీపేట ప్రాంత వాసులు తాము కోనాలనుకున్న ప్రాపర్టీ ఎక్కడికో వెళ్లకుండా ఇక్కడే మనకి నచ్చింది తీసుకోవచ్చున్నారు . ఉత్తర దక్షిణ భారతదేశంలో కలిపే రైల్వే జంక్షన్లు వరంగల్‌లో ఉన్నాయని, రాబోయే కాలంలో వరంగల్ నగరానికి ఎయిర్‌పోర్ట్ రాబోతుందని, వైద్య రంగంలో కాకతీయ మెడికల్ కాలేజి ఎంజీఎం లాంటి ప్రభుత్వ హాస్పిటల్‌లు ఉన్నాయన్నారు.కాకతీయ యూనివర్సిటీ , నిట్ లాంటి విద్యాసంస్థలు ఉన్నాయని, టెంపుల్ టూరిజం లో సమ్మక్క సారలమ్మ ఆలయం, రామప్ప ఆలయం ,వెయ్యి స్థంభాల గుడి ఉన్నాయన్నారు.

## తిరుపతి తొక్కిసలాటలో అసలు దోషి చంద్రబాబే

**సొంతవారికి పదవులు కట్టబెట్టడంలోనే బాబుకు శ్రద్ధ**

**ఘాటు విమర్శలు చేసిన మాజీమంత్రి రోజా**

**తిరుపతి,జనవరి11:** తిరుపతి తొక్కిసలాట ఘటనలో అసలు ముద్దాయి సెం చంద్రబాబు నాయుడు అని మాజీమంత్రి ఆర్‌కె రోజా అన్నారు. తొక్కిసలాటతో హిందువుల మనోభావాలు దెబ్బతిన్న సిఎం, డిప్యూటీ సిఎంకు బుద్ధిరాలేదని అన్నారు. చంద్రబాబు తన మనుషులను కాపాడుకోవడానికి ప్రయత్నిస్తున్నారని, భక్తుల మీద ప్రేమ, అనుభవం లేనివారికి పదవులు ఇస్తున్నారని రోజా వ్యాఖ్యనించారు.హిందూవులంటే చంద్రబాబుకు గౌరవం లేదా అని రోజా ఆరోపణలు చేశారు. వెంకయ్య ' చౌదరి' కావడాన్నే పదవి ఇచ్చారా? తిరుపతి తొక్కిసలాటలో ఆరుగురు చనిపోయినా చంద్రబాబు మేల్కో లేదని, తిరుపతి తొక్కిసలాటలో మొదటి ముద్దాయి చంద్రబాబు అనే ఆమె అన్నారు. సరైన సంఖ్యలో పోలీసులను పెడితే తొక్కిసలాట జరిగేది కాదని, ఈ హత్యలు కూటమి ప్రభుత్వం చంద్రబాబు చేసినవేనని, లక్షల సంఖ్యలో భక్తులు వస్తారని మీకు తెలియదా? మద్యం పాలసీని మారుస్తారు కానీ టోకెన్ సిస్టం ను మార్చరా?? అని ప్రశ్నిచారు. తొక్కిసలాటకు బాధ్యులైన వారిపై ఎఫ్ఐఆర్ ఎందుకు బుక్ చేయలేదు? అని రోజా మండిపడ్డారు. తొక్కిసలాటకు కారణమైన వారి తోలు ఎందుకు పవన్ తీయడం లేదు?? చౌదరి, బిఆర్ నాయుడ్ని శిక్షించడానికి పవన్ ఎందుకు భయపడుతున్నారని, కులం చూసి భయపడను అనే పవన్ ఇప్పడెందుకు భయపడుతున్నారు. ఎస్పీ, టిటిడి పాలక మండలితో సహా అందరిపై కేసులు పెట్టాలని తిరుపతి తొక్కిసలాటను కోర్టులు సుమోటో తీసుకోవాలని తెలిపారు. తొక్కిసలాట తరువాత భక్తులు భయపడి దైవ దర్శనానికి కూడా రాలేదని, హిందూత్వాన్ని, మన దేవుళ్లను కాపాడుకోవడానికి స్వామిజీలు ఉన్నారన్నారు. పిఠాపురంలో మణికంఠ, చరణ్ కుటుంబాలను పవన్ ఎందుకు పరామర్శించలేదని వైసిపి మాజి మంత్రి రోజా ఆగ్రహం వ్యక్తం చేశారు. చెప్పాల్సింది క్షమాపణలు కాదు..బాధ్యులను శిక్షించాలన్నారు. టిటిడి ఛైర్మన్, ఈవో, జేఈవో తప్పు చేశారని పవనే చెప్తున్నారని రోజా స్పష్టం చేస్తున్నారు.

## వడ్డె ఓబన్న పోరాటం.. భావితరాలకు స్ఫూర్తి

**జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మిశ**

**తిరుపతి,జనవరి11:**

స్వాతంత్య్ర సమరయోధుడు వడ్డె ఓబన్న పోరాటం చిరస్మరణీయమని, భావితరాలకు స్ఫూర్తి మార్గమని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. నివారం వ్డె ఓబన్న జయంతి సందర్భంగా కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ఆయన చిత్రపటానికి కలెక్టర్ లక్ష్మీశ పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా ఆయన చేసిన పోరాటం, ప్రజా ప్రయోజనాల కోసం చేసిన కృషిని ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ఓబన్న పోరాటానికి సముచిత గుర్తింపునిచ్చి, ఆయన స్ఫూర్తిని ముందుతరాలకు అందించాలనే గొప్ప లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం వ్డె ఓబన్న జయంతిని అధికారికంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వడ్డె ఓబన్న పేద రైతులు, గ్రామస్థుల హక్కులు కాపాడేందుకు, వారికి న్యాయం చేసేందుకు బ్రిటిష్ వారిపై పోరాటం చేశారన్నారు. ఓబన్న త్యాగాలను, సమాజానికి ఆయన చేసిన సేవలను గుర్తుంచుకోవడం ప్రతిఒక్కరి బాధ్యత అని.. ఆయన అందించిన పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకొని జీవితంలో ఉన్నత స్థానాలకు ఎదగాలని, రాష్ట్రం, దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. ఞర్యక్రమంలో డీఆర్‌వో ఎం.లక్ష్మి నరసింహం, ఇన్‌ఛార్జ్ బీసీ సంక్షేమ అధికారి కె.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల అటవీ ప్రాంతంలో చిరుత సంచారం

**చిరుతను చూసి భయంతో కిందపడ్డ ఉద్యోగి**

**తిరుమల,జనవరి11:** తిరుమలలో చిరుత సంచారం తీవ్ర కలకలం రేపుతోంది. అలిపిరి వద్ద ద్విచక్రవాహనంపై వెళ్తున్న టీటీడీ ఉద్యోగికి చిరుత కనిపించింది. చిరుతను చూడగానే అతను తీవ్ర భయాందోళనకు గురయ్యాడు. దీంతో ద్విచక్రవాహనం అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టాడు. ప్రమాదంలో బాధితుడికి తీవ్రగాయాలు అయ్యాయి. దీంతో అతడిని హుటాహుటిన ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. విషయం తెలుసుకున్న టీటీడీ అధికారులు అప్రమత్తమయ్యారు. చిరుత సంచారంపై భక్తులను అప్రమత్తం చేశారు. అలిపిరి సమీపంలో చిరుత సంచరిస్తున్నట్లు టీటీడీ అధికారులు వెల్లడించారు. భక్తులందరూ అప్రమత్తంగా ఉండాలని, తగిన జాగ్రత్తలు పాటించాలని హెచ్చరిస్తున్నారు. మరోవైపు చిరుత సంచారంపై అటవీశాఖ అధికారులకు టీటీడీ సిబ్బంది సమాచారం అందించారు. రంగంలోకి దిగిన ఫారెస్ట్ అధికారులు.. చిరుత కోసం గాలింపు చర్యలు చేపట్టారు. దాన్ని పట్టుకునేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. ట్రాప్ కెమెరాలు అమర్చడం సహా బోన్ ఏర్పాటు చేయడం వంటి అంశాలపై చర్చిస్తున్నారు.

## తిరుపతి తొక్కిసలాట బాధితులకు పరిహారం

**తిరుపతి,జనవరి11:** తిరుపతి తొక్కిసలాట ఘటనలో బాధితులకు పరిహారం పంపిణీ కోసం తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు.. బోర్డు సభ్యులతో రెండు బృందాలను నియమించారు. మృతుల కుటుంబాలు, గాయపడిన వారికి ఆదివారం నుంచి ఈ బృందాలు పరిహారం చెక్కులు అందజేయనున్నాయి. విశాఖ, నర్సీపట్నం వెళ్లే బృందంలో బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ, జంగా కృష్ణమూర్తి, పనబాక లక్ష్మి, జానకీదేవి, మహేందర్‌రెడ్డి, ఎం.ఎస్ రాజు, భానుప్రకాశ్‌రెడ్డి ఉన్నారు. తమిళనాడు, కేరళ వెళ్లే బృందంలో శ్రీరామమూర్తి, కృష్ణమూర్తి వైద్యనాథన్, నరేష్ కుమార్, శాంతారాం, సుచిత్ర ఎల్ల ఉన్నారు. మృతుల కుటుంబాలకు రూ.25 లక్షలు చొప్పున, కుటుంబ సభ్యుల్లో ఒకరికి కాంట్రాక్టు ఉద్యోగం ఇవ్వనున్నారు. మృతుల కుటుంబాల్లో పిల్లలకు విద్య అందించేందుకు వివరాలు సేకరించనున్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**చర్ల, జనవరి 11**

చర్ల మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం పదవ తరగతి 1999,2000 సంవత్సరపు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరిగినది.ఈ ఆత్మీయ సమ్మేళనానికి పదవ తరగతి విద్యార్థిని ,విద్యార్థులు పాల్గొనగా అప్పుడు విద్యాభోధన చేసిన ఉపాధ్యాయులు కూడా ఈ యొక్క ఆత్మీయ సమ్మేళనానికి విచ్చేయడం జరిగినది .ఈ ఆత్మీయ సమ్మేళనం లో ఉపాధ్యాయులు మాట్లాడుతూ 24 సంవత్సరాలు అయిపోయినా కూడా మీరు మమ్ములను గుర్తు పెట్టుకుని ఈ కార్యక్రమానికి పిలవడం ఎంతో ఆనందంగా ఉన్నదని ఉద్యోగ రీత్యా మేము రకరకాల ప్రాంతాల్లో ఉన్నప్పటికీ మీరు చూపించిన ప్రేమకి మీరు చూపించిన ఆప్యాయతకి కాదనలేక ఈ యొక్క పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనానికి విచ్చేయడం జరిగినదని తెలియజేశారు. ఆత్మీయ సమ్మేళనం లో ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఇప్పుడు సోషల్ మీడియా వినియోగం చాలా విరివిగా పెరిగిందని సోషల్ మీడియాతో ఉపయోగం ఎంత ఉందో అంతే దుష్ఫలితాలు కూడా ఉన్నాయని దాన్ని సరైన పద్ధతిలో వినియోగించుకోవాలని మీరు కూడా మీ పిల్లలపై శ్రద్ధ చూపించి మీరు చేయలేని వి మీ పిల్లలద్వారా చేయించి వారిని ఉన్నతశిఖరాలలో ఉంచేలా ప్రోత్సాహించాలని అన్నారు . అలాగే తాము పనిచేసినప్పుడు ఇక్కడ విద్యార్థులపై తమకున్న జ్ఞాపకాలను నెమరు వేసుకొని విద్యార్థులతో పంచుకోవడం జరిగినది. ఉపాధ్యాయుడు ఎప్పుడూ విద్యార్థులు ఉన్నత స్థితిలో ఉండాలని కోరుకుంటారని ఎప్పుడైతే విద్యార్థులు ఉన్నత స్థాయిలో ఉంటారో ఆ ఉపాధ్యాయులకు పట్టలేని ఆనందం ఉంటుందని అన్నారు. అలాగే మాకు ఈ 1999 2000 సంవత్సర టెన్త్ బ్యాచ్ తో చాలా మంచి అనుబంధం ఉన్నదని అప్పుడు మేము కూడా పట్టుదలతో విద్యార్థులకు పాఠాలు బోధించామని అంతే శ్రద్ధగా విద్యార్థులు కూడా నేర్చుకొని ఉత్తమ ఫలితాలు తీసుకురావడం జరిగినదని అన్నారు. ఇదేవిధంగా మా నుంచి మీకు ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్నా ఎప్పుడూ మేము అందుబాటులో ఉంటామని మీరు ఏ విషయమైనా మాకు స్వేచ్ఛగా పంచుకోవచ్చని మా ఎక్స్పీరియన్స్ తో మీకు మంచి సలహాలు ఇచ్చేందుకు మేము ఎప్పుడు సిద్ధంగా ఉంటామని తెలియచేసారు . ఈ బ్యాచ్ సమాజానికి పనికివచ్చే ల మంచి కార్యక్రమాలను తమకు తోచినంత చేసేలా ప్రణాళికలను చేసినట్లయితే బావుంటుందని సూచించారు . ఇలా 25 సంవత్సరాల తర్వాత మిమ్మల్ని అందరిని కలవడం చాలా ఆనందంగా ఉన్నదని




అన్నారు. ఈ కార్యక్రమంలో ఇక్కడకు విచ్చేసిన ఉపాధ్యాయులకు శాలువాతో చిరు సత్కారం చేసుకుని వారి అమూల్యమైన ఆసిస్సులను పొందటం జరిగింది .ఈ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం లో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులు తమ యొక్క జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఆహ్లాదకరంగా ఈ యొక్క కార్యక్రమాన్ని ముగించటం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఉపాధ్యాయులు శ్రీ శేషగిరిరావు,శ్రీ శ్రీధర్ బాబు,శ్రీ శ్రీనివాసరావు,శ్రీ విష్ణు ,శ్రీ రమణా రెడ్డి,శ్రీ రామేశ్వరరావు ,శ్రీ సుబ్రహ్మణ్యం,శ్రీ ఎం వి ఎల్ నరసింహారావు,శ్రీ చక్రపాణి మేడం లు పాల్గొన్నారు. 1999, 2000 సంవత్సరం 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది

# రైతు భరోసారైతులందరికి రూ.15 వేలు ఇవ్వాల్సిందే

**తమది రైతు ప్రభుత్వం అని చెప్పుకునే కాంగ్రెస్ సర్కార్ భరోసాలో కోతలు విధించడం సరికాదు**

**రెండు లక్షల వరకు రైతు రుణమాఫీని పూర్తిస్థాయిలో చేయాలి**

**హనుమకొండ జిల్లా రైతు రక్షణ సమితి అధ్యక్షులు హింగే భాస్కర్**

**రైతు రక్షణ సమితి ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వరికెల కిషన్ రావు**

**ఎల్కతుర్తి, జనవరి 11**

ఎల్కతుర్తి మండల కేంద్రంలోని అంబేద్కర్ ప్రాంగణంలో రైతులకు రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా కింద రూ.15 వేలు ఇవ్వాల్సిందేనని తెలంగాణ రైతు రక్షణ సమితి( టీ ఆర్ ఆర్ ఎస్) హింగే భాస్కర్ డిమాండ్ చేశారు. శనివారం ఎల్కతుర్తి మండల కేంద్రంలో రైతు రక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వరికెల కిషన్ రావు ఆధ్వర్యంలో నాయకులు మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర సర్కారు రైతాంగానికి ఇచ్చిన హామీ ప్రకారం రైతు భరోసాను తప్పనిసరిగా 15000 ఇవ్వాలని కోరారు. తమది రైతు ప్రభుత్వం అని చెప్పుకునే కాంగ్రెస్ సర్కారు భరోసాలో కోతలు విధించడం సరికాదని పేర్కొన్నారు. రూ. రెండు లక్షల వరకు రైతు రుణమాఫీని పూర్తిస్థాయిలో చేయాలని కోరారు. సన్న వడ్లకు ప్రభుత్వం చెల్లించే బోనస్ సైతం రైతులకు పూర్తిస్థాయిలో అందడం లేదని, ప్రభుత్వం ఈ విషయమై దృష్టి సారించాలని కోరారు. రైతు రక్షణ సమితి హనుమకొండ జిల్లా అధ్యక్షుడు హింగే భాస్కర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం రైతుల పక్షాన ఉందని భావించాలంటే తప్పనిసరిగా రైతు భరోసాను రూ.15 వేలు ఎకరానికి చెల్లించాల్సిందేనని వెల్లడించారు. గత ప్రభుత్వం కరోనా కష్ట కాలంలో సైతం



రైతుబంధును క్రమం తప్పకుండా రైతన్నకి అందజేసిందని గుర్తు చేశారు. ప్రస్తుత ప్రభుత్వం సైతం అన్నదాతకు అండగా నిలవాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో రైతు రక్షణ సమితి ఎల్కతుర్తి మండల అధ్యక్షుడు కొక్కు తిరుపతి, ప్రధాన కార్యదర్శి కోదాటి రామారావు, కమలాపూర్ మండల అధ్యక్షుడు నూనె రమేష్, నాయకులు హింగె రవీందర్, స్వర్గం అనిల్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆందోళనకరంగా భారత్ ఆర్థిక వ్యవస్థ

**అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ ఎండి జార్జివా వ్యాఖ్య**

**న్యూఢిల్లీ,జనవరి11:** 2025లో భారత ఆర్థిక వ్యవస్థ గురించి అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ క్రిస్టాలినా జార్జివా సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ ఏడాదిలో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ స్థిరంగా ఉన్నప్పటికీ, భారత్ విషయానికి వస్తే 'కొంచెం బలహీనంగా' ఉంటుందని అంచనా వేశారు. ఈ సంవత్సరం ప్రపంచం చాలా అనిశ్చితిని చూస్తుందని, ప్రధానంగా అమెరికా వాణిజ్య విధానంపై అనిశ్చితి ఉన్నట్లు జార్జివా చెప్పారు. 2025 సంవత్సరంలో ప్రపంచ వృద్ధి స్థిరంగా ఉండే అవకాశం ఉందని, ప్రాంతీయ వైవిధ్యాలు అందులో కనిపిస్తాయని ఆమో వార్షిక మీడియా రౌండ్ టేబుల్ సమావేశంలో అన్నారు.

గత కొన్ని సంవత్సరాలుగా ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థలలో ఒకటిగా ఉన్న భారత ఆర్థిక వ్యవస్థ 2025 లో కొద్దిగా బలహీనపడవచ్చని జార్జివా ఆందోళన వ్యక్తం చేశారు. అయితే దీని గురించి ఇంకేమీ చెప్పలేదు. దీనిపై మరిన్ని వివరాలు ప్రపంచ ఆర్థిక పరిస్థితిపై రాబోయే నివేదికలో ఇవ్వబడతాయని అన్నారు. అమెరికా మనం ఊహించిన దానికంటే చాలా మెరుగ్గా పనిచేస్తోంద న్నారు. ఈ క్రమంలో యూరోపియన్ యూనియన్ కొంచెం నిలబడిందని, భారతదేశం కొంచెం బలహీనంగా ఉందని ఆమె అన్నారు. దీంతో పాటు బ్రెజిల్ కొంతవరకు అధిక ద్రవ్యోల్బణాన్ని ఎదుర్కొంటోందని ఆమె గుర్తు చేశారు. ప్రపంచంలో రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ అయిన చైనా ద్రవ్యోల్బణాన్ని తగ్గించడం, దేశీయ డిమాండ్‌కు కొనసాగుతున్న సవాళ్ల నుంచి ఒత్తిడిని ఎదుర్కొంటోందని జార్జివా అన్నారు. వారి అన్ని ప్రయత్నాలు ఉన్నప్పటికీ, తక్కువ ఆదాయ దేశాలు గణనీయమైన ప్రతికూల ప్రభావాన్ని చూపే పరిస్థితిలో ఉన్నాయని జార్జివా అన్నారు. ఈ క్రమంలో 2025లో ఆర్థిక విధానాలకు సంబంధించి చాలా అనిశ్చితి ఉంటుందని భావిస్తున్నట్లు చెప్పారు. అమెరికా ఆర్థిక వ్యవస్థ పరిమాణం, పాత్రను దృష్టిలో ఉంచుకుని, రాబోయే పరిపాలన విధాన చర్యలు, ముఖ్యంగా సుంకాలు, పన్నులు, నియంత్రణ వంటివి ఉంటాయన్నారు.

చైనా, కెనడా, మెక్సికో వంటి దేశాలపై అదనపు సుంకాలను విధించే ప్రణాళికలను డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. జనవరి 20న ఆయన అమెరికా 47వ అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు.

# 26 నుంచే కొత్త రేషన్ కార్డులు

**ఖమ్మం,జనవరి11:** కొత్త రేషన్ కార్డుల జారీ విషయంలో కీలక వ్యాఖ్యలు చేశారు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి. జనవరి 26 నుంచి పేదలందరికీ కొత్త రేషన్ కార్డులు ఇస్తామని అన్నారు. గడచిన పదేళ్లలో ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగలేదని..అభివృద్ధి జరగాలంటే ఇందిరమ్మ రాజ్యంతోనే సాధ్యం అని ప్రజలు కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చారని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఎక్కడ ఎన్నికలు జరిగితే అక్కడ సంక్షేమ పథకాలు అమలు చేశారని అన్నారు. గత ప్రభుత్వం పీకల వరకు అప్పులు పెట్టిపోయినప్పటికీ జనవరి 26న రైతు భరోసా కూడా ఎకరాకు 15 వేలు ఇవ్వబోతున్నామని అన్నారు పొంగులేటి.

భూమి లేని ప్రతి నిరుపేద కుటుంబానికి రెండు విడుతలుగా 12 వేలు కూడా ఆరోజే ఇవ్వాబోతున్నామని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో నియమాలు పాటించకుండా కొండలకు,గుట్టలకు రైతుబంధు ఇచ్చారని అన్నారు. కడుబీదవారికి మొదటి ప్రాధాన్యత గా ఇల్లు ఇవ్వాలని నిర్ణయించామని పొంగులేటి అన్నారు.

# కనౌజ్‌లో ఘోర ప్రమాదం

**కూలిన నిర్మాణంలో ఉన్న రైల్వే పైకప్పు**

**లక్నో,జనవరి11:** ఉత్తరప్రదేశ్‌లో ఘోర ప్రమాదం జరిగింది. కన్నౌజ్ రైల్వే స్టేషన్ లో నిర్మాణంలో ఉన్న భవనం పైకప్పు ప్రమాదవశాత్తూ కూలిపోయింది. దీంతో పలువురు కార్మికులు శిథిలాల కింద చిక్కుకుపోయారు. సమాచారమందు కున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. శిథిలాల కింద కనీసం 20 మంది చిక్కుకుని ఉండొచ్చని ప్రాథమిక సమాచారం. ఇప్పటివరకు ఆరుగురిని కాపాడి ఆసుపత్రికి తరలించారు. శిథిలాల కింద వారిని వెలికి తీసేందుకు సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. కన్నౌజ్ రైల్వే స్టేషన్‌లో ఆధునికీకరణ పనుల్లో భాగంగా పలు నిర్మాణాలు చేపట్టారు. ఈ క్రమంలోనే శనివారం మధ్యాహ్నం రెండో అంతస్తులో ఉన్న పైకప్పు ఒక్కసారిగా కూలిపోయింది. భారీ శబ్దం రావడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. ప్రమాదానికి గల కారణాలపై అధికారులు ఆరా తీస్తున్నారు. దీనిపై మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.ఘటనపై యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సహాయక చర్యలు వేగవంతం చేయాలని సంబంధిత అధికారులు ఆదేశించారు. క్షతగాత్రులకు తక్షణమే మెరుగైన వైద్య సాయం అందించాలని సూచించారు.

# మరింత పడిపోయిన రూపాయి విలువ

**ప్రధాని మోడీ సమాధానం చెప్పాలన్న ప్రియాంక**

**న్యూఢిల్లీ,జనవరి11:** అమెరికా డాలరుతో రూపాయి మారకం విలువ భారీగా పడిపోవడంపై కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీశారు. దీనిపై ప్రధాని మోదీ సమాధానం చెప్పాలన్నారు. శుక్రవారం రూపాయి విలువ ఒక్కసారిగా 16 పైసలు క్షీణించి చరిత్రలోనే తొలిసారిగా 86.04కి చేరుకున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో 'ఎక్స్' వేదికగా ప్రియాంక గాంధీ విమర్శలు గుప్పించారు. 'చరిత్రలోనే తొలిసారిగా రూపాయి మారకం విలువ కనిష్ఠ స్థాయికి చేరుకుంది. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ హయాంలో డాలరుతో రూపాయి మారకం విలువ 58-59 గా ఉండేది. అప్పట్లో నరేంద్ర మోదీ రూపాయి విలువను ప్రభుత్వ ప్రతిష్ఠతో ముడిపెట్టేవారు. డబ్బు విలువ ఏ దేశంలోనూ ఇంతగా పడిపోదని, అంతా తనకే తెలుసని చెప్పేవారు. మరి ఇప్పుడేమైంది. ఆయనే ప్రధానిగా ఉన్నారు. పతనంలో రూపాయి రికార్డులు సృష్టిస్తోంది. రోజు రోజుకూ దాని విలువ పడిపోతోంది. అందువల్ల దేశ ప్రజలకు ఆయన సమాధానం చెప్పాలని ప్రియాంక గాంధీ డిమాండ్ చేశారు.

# బంగ్లాదేశ్ సాయుధ మూకల స్మగ్లింగ్ యత్నాలు

**భగ్నం చేసిన సరిహద్దు బలగాలు**

**మాల్దా,జనవరి11:** బంగ్లాదేశ్‌కు చెందిన సాయుధ మూకల స్మగ్లింగ్ యత్నాలను భారత్ సైన్యం భగ్నం చేసింది. శనివారం తెల్లవారు జామున 2.10 సమయంలో దాదాపు 15-20 మంది సాయుధులు భారత్‌లోకి చొరబడే ప్రయత్నం చేశారు. పసిగట్టిన సరిహద్దు భద్రతా సిబ్బంది వారిని పలుమార్లు హెచ్చరించినా వినిపించుకోకుండా సరిహద్దు వైపు దూసుకొచ్చారు. జవాన్ల కళ్లు బైర్లు కమ్మేలా అత్యంత శక్తివంతమైన కాంతిని ప్రసరించే హై బీమ్ ఫ్లాష్‌లైట్లను వినియోగించారు. అంతలోనే జవాన్లపై మారణాయుధాలతో దాడికి దిగారు. తొలుత వారిని భయపెట్టేందుకు జవాన్లు రెండు రౌండ్లు గాల్లోకి కాల్పులు జరిపారు. అయినా వెనక్కి తగ్గకపోవడంతో ఆత్మరక్షణ కోసం బీఎస్ఎఫ్ సిబ్బంది కూడా ప్రతిదాడి చేశారు. దీంతో వారంతా తోకముడుచుకొని తిరిగి బంగ్లాదేశ్‌వైపు పారిపోయారు. అనంతరం ఆ ప్రాంతంలో తనిఖీలు నిర్వహించగా.. 572 సీసాల ఔషధాలు,హైబీమ్ ఎ÷-లాష్‌లైట్లు, ఆయుధాలు లభ్యమయ్యాయి. ఈ మేరకు బీఎస్ఎఫ్ ఉన్నతాధికారులు ప్రకటన విడుదల చేశారు. మరోవైపు ముర్షిదాబాద్, మాల్దా జిల్లాల పరిధిలోని బంగ్లాదేశ్ సరిహద్దు గుండా అక్రమంగా భారత్‌లోకి ప్రవేశించేందుకు బంగ్లాదేశీయులు చేసిన ప్రయత్నాలను బీఎస్ఎఫ్ సిబ్బంది భగ్నం చేశారు. బంగ్లాదేశ్ నుంచి అక్రమంగా ప్రవేశించేందుకు అవకాశమున్నందున నందన్‌పుర్, ఫార్జిపరా, హరినాథ్‌పుర్, చురియంత్‌పుర్ అవుట్‌పోస్టుల్లో భద్రతను బీఎస్ఎఫ్ మరింత కట్టుదిట్టం చేసింది.

# నేటినుంచి పరేడ్ గ్రౌండ్‌లో కైట్ ఫెస్టివల్

**పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి జూపల్లి**

**హైదరాబాద్,జనవరి11:** సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో మూడు రోజుల పాటు కైట్ ఫెస్టివల్‌ను నిర్వహించనున్నట్లు మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. ఈ సందర్భంగా ఫెస్టివల్ పోస్టర్‌ను మంత్రి విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వివిధ రాష్ట్రాలకు చెందినవారు ఈ ఫెస్టివల్‌లో పాల్గొంటారని తెలిపారు. ఇండోనేషియా, శ్రీలంక, నేపాల్, స్కాట్‌లాండ్, మలేషియా, ఇటలీ, దక్షిణాఫ్రికా, నెదర్లాండ్స్ సహా మొత్తం 50 దేశాలకు చెందిన దాదాపు 150 మంది ప్లయర్స్ కైట్ ఫెస్టివల్‌లో పాల్గొంటారని తెలిపారు. సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా ఫెస్టివెల్ ఉంటుందన్నారు. గ్రామాల్లో కూడా సంస్కృతి, సంప్రదాయాలు పెంపొందించేలా పెద్ద ఎత్తున ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించుకోవాలన్నారు.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST:MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101